# నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిల్ భేటీ

అభివృద్ధి పనులకు 17 తీర్మానాలు ఏకగ్రీవ ఆమోదం
పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులకు ప్రాధాన్యం
పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి: చైర్మన్ కొనతం వెంకటరెడ్డి
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు: హామీ





**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ వార్త**
నేరేడుచర్ల పురపాలక సంఘ సాధారణ కౌన్సిల్ సమావేశం మంగళవారం పురపాలక కార్యాలయంలోని కౌన్సిల్ మందిరంలో చైర్మన్ కొనతం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**రూ.18.75 లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం**
రెండు వేల ఇరవై ఆరు--ఇరవై ఏడు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి పనుల కోసం మొత్తం 17 తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు నిధులు వినియోగించాలని నిర్ణయించారు.

**పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం**
మొదటి వార్డు నుంచి పదిహేనవ వార్డు వరకు పారిశుద్ధ్య పనులు, తాగునీటి పైపుల మరమ్మతులు, వన మహోత్సవ కార్యక్రమాలకు అవసరమైన పనుల కోసం యంత్రాలను అద్దెకు వినియోగించేందుకు రూ.5 లక్షలు కేటాయించేందుకు తీర్మానం చేశారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా నీటి సరఫరా మోటార్ల మరమ్మతులు, అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ.3 లక్షలు కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పన్నెండవ వార్డులో బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఇంటి సమీపంలో మురుగు కాల్వపై కల్వర్టు నిర్మాణానికి రూ.50 వేల నిధులు కేటాయించారు. పట్టణ పారిశుద్ధ్య పనుల కోసం రోజువారీ కూలీల వేతనాలకు రూ.4 లక్షలు కేటాయించేందుకు నిర్ణయించారు.

**వీధి కుక్కల నియంత్రణకు చర్యలు**
పట్టణంలో వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు జంతు జనన నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 300 వీధి కుక్కలకు హైదరాబాద్‌కు చెందిన సంస్థ ద్వారా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు తీర్మానం చేశారు.తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియ చేపడుతున్న సంస్థకు రూ.3,15,060 బిల్లును చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రంజాన్, బక్రీద్ పండుగల సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ ఏర్పాట్లకు చేసిన రూ.30 వేల ఖర్చుకు కూడా ఆమోదం లభించింది.

**పార్టీలకు అతీతంగా నేరేడుచర్ల అభివృద్ధి**
కౌన్సిల్ సమావేశంలో అందరు కౌన్సిలర్ లు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ కొనతం వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నేరేడుచర్ల పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి వార్డులో చెత్త సేకరణ, తాగునీటి సమస్యలు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పారిశుద్ధ్య పనులను ఎలాంటి జాప్యం లేకుండా చేపడతామని చెప్పారు.వీధి దీపాలు, విద్యుత్ స్తంభాల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ కోతల సమస్య లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు బోర్ల మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో కూడా సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

**ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి**
నేరేడుచర్ల పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చైర్మన్ తెలిపారు. రోడ్లపై అడ్డంగా నిలిపే బండ్లు, ఇతర ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

**డంపింగ్ యార్డు తరలింపుపై మంత్రి దృష్టికి**
పాత నేరేడుచర్లలో ఉన్న చెత్త నిల్వ కేంద్రాన్ని మరో ప్రాంతానికి తరలించాలని మూడవ కౌన్సిలర్ దొండ పాటి అప్పిరెడ్డి సమావేశంలో ప్రశ్న అడిగారు. ప్రశ్న కు చైర్మన్ స్పందించారు. ఈ అంశాన్ని ఇప్పటికే గౌరవ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం చెత్త నిల్వ కేంద్రాన్ని తరలించలేకపోతున్నామని వివరించారు.ఎలాంటి అభ్యంతరాలు లేని స్థలం ఎవరికైనా తెలిసి ఉంటే పురపాలక సంఘం దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి అక్కడికి తరలించే చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటివరకు ప్రస్తుత చెత్త నిల్వ కేంద్రం వల్ల పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు**
నేరేడుచర్లలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని పలువురు ప్రస్తావించగా, ఈ నెల 15వ తేదీ తర్వాత అర్హులైన వారికి కచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా నిజమైన నిరుపేదలకు, గుడిసెల్లో నివసిస్తున్న అర్హులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.నేరేడుచర్ల పురపాలక సంఘ పరిధిలో సుమారు 300 నుంచి 400 మంది వరకు కనీసం ఒక గుంట భూమి కూడా లేని నిరుపేదలు ఉన్నారని తెలిపారు. వారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి భూమి లేని పేదలందరికీ ఒకేచోట స్థలం కేటాయించేలా కృషి చేస్తామని చెప్పారు. అర్హులైన వారందరికీ అక్కడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సమావేశంలో పాల్గొన్న వారు**
సమావేశంలో ఉప చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, పురపాలక సంఘ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, యారవ లక్ష్మి, కొనతం మంజుల, నన్నెపంగా శ్రీనివాస్, తాళ్ల లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, ఎం.డి. అబ్దుల్ కలీం, బొలిశెట్టి లక్ష్మయ్య, గుగులోతు రవీందర్ నాయక్, వాసా జ్యోతి, ఇంజమూరి వెంకటమ్మ, ఎం.డి. షాహిన్, ఆరూరి విజయలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా ఖాన్, షేక్ మొగలాబి, పురపాలక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలుగు గడ్డ గ్రామ సర్పంచ్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

సిద్దిపేట జిల్లా



**శుభోదయ డైనమిక్** జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య పుట్టినరోజు పలుగు గడ్డ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల అంజయ్య గ్రామస్తులు మరియు బీ జీ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల పరమేష్ లు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రజా జీవితంలో ఉన్నంత పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంత సాగర్ గ్రామసర్పంచ్ క్యాసారం కుమార్, పలుగు గడ్డ గ్రామ వార్డు సభ్యులు కృష్ణ,హేమలత సుధాకర్, గ్రామ నాయకులు యువకులు నర్ర పెద్ద కనకయ్య,గువ్వ రమేష్,లింగాల కనకయ్య,నాగరాజు,లక్ష్మణ్,కనకరాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు,

## దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య



**సూర్యాపేట, శుభోదయ డైనమిక్** బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఎప్పుడూ చిన్నచూపేనని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ఆరోపించారు. సూర్యాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి తానే సీఎం అయ్యారని విమర్శించారు. మూడు ఎకరాల భూమి హామీ, దళితబంధు పథకం అమలులో బీఆర్ఎస్ విఫలమైందని ఆరోపించారు.దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం యావత్ దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

420 హామీలు అమలు చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి



**సూర్యాపేట, శుభోదయ డైనమిక్** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వాటిని ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను పోలీసు బలంతో అణిచివేస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ ఆరోపించారు.బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల చివరి రోజున సూర్యాపేట ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, మహిళల సమస్యలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు.రాజ్యాంగ హక్కులను, నిరసన తెలిపే హక్కును కాపాడాలని అంబేద్కర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వై. వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్, పెరుమాళ్ల అన్నపూర్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ మారిపోయారా..?

అధికారానికి ముందు హామీలు.. ఇప్పుడు ఆశావహుల ఎదురుచూపులు



**శుభోదయ డైనమిక్ -- హుజూర్‌నగర్**
"అప్పుడు ఉత్తమ్ వేరు.. ఇప్పుడు ఉత్తమ్ వేరు..?" అంటూ హుజూర్‌నగర్ కాంగ్రెస్ రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత లేదని పలువురు ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా పార్టీ కోసం పోటీ నుంచి తప్పుకున్న వారికి ఇచ్చిన హామీలు, నామినేటెడ్ పదవులపై ఇచ్చిన భరోసాల అమలు ఎప్పుడనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల పదవుల్లో హుజూర్‌నగర్‌కు సముచిత ప్రాధాన్యత ఎప్పుడు దక్కుతుందన్నది ఆశావహుల్లో చర్చనీయాంశంగా మారింది.ఇక గ్రంథాలయ చైర్మన్ పదవిని పార్టీ కోసం చురుకుగా పనిచేస్తున్న యువ నాయకుడికి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. యువత, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగపడేలా గ్రంథాలయాల అభివృద్ధికి యువ నాయకత్వం దోహదపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో సీనియర్ నాయకులకు వారి అనుభవానికి తగిన ఇతర కీలక పదవులు ఇవ్వాలని సూచిస్తున్నారు."అనుభవానికి గౌరవం.. యువతకు అవకాశం" అనే విధానంతో పదవుల పంపకం జరిగితే పార్టీకి రెండు తరాల బలం చేకూరుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.మరి ఎన్నికల సమయంలో ఇచ్చిన కమిట్‌మెంట్‌లపై స్పష్టత ఎప్పుడు? హుజూర్‌నగర్‌కు రాష్ట్ర స్థాయి పదవుల్లో ప్రాధాన్యత ఎప్పుడు? గ్రంథాలయ చైర్మన్ పదవి యువతను వరిస్తుందా? అన్నది ఇప్పుడు హుజూర్‌నగర్ రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

ముగ్గురు పెడ్లర్లు అరెస్టు

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒకసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామిలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామిని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర

## జేసీబీ పనులకు టెండర్ ప్రక్రియ తప్పనిసరి చేయాలి

మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి




**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** మున్సిపాలిటీలో జేసీబీ ద్వారా చేపట్టే పనులను నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ ద్వారా మాత్రమే చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ మూడో వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో జేసీబీ పనులను ఒకే జేసీబీకి అప్పగిస్తూ ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సరికాదన్నారు. ఈ విషయాన్ని గతంలోనూ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ చట్టం ప్రకారం రూ.లక్షకు పైగా విలువైన పనులను నిబంధనల మేరకు టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు.టెండర్ ప్రక్రియను పాటించకుండా ఒకే జేసీబీకి పనులు అప్పగించడం నిబంధనలకు విరుద్ధమని, మున్సిపల్ ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీబీ పనులకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించి, అర్హత ఉన్న వారికి పనులు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మొదటి వార్డు కౌన్సిలర్ గుగులోతు రవీందర్ నాయక్, కౌన్సిలర్లు ఇంజమూరి వెంకటమ్మ, మహ్మద్ షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమారభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22ం ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం అదిస్తున్న ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎతీబ

## ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం



**నల్గొండ బ్యూరో, శుభోదయ దైనమిక్** ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించిన ఆయన.. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, పెండింగ్ అవార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో అవార్డులు త్వరగా పాస్ చేయాలని సూచించారు. నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ కింద అందాల్సిన సౌకర్యాలు, ప్రయోజనాలను త్వరితగతిన కల్పించాలని ఆదేశించారు.సమావేశంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, ఏఎంఆర్‌పీ భూసేకరణ స్పెషల్ కలెక్టర్ డి. మాధురి, ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## 104 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**ఆత్మకూరు(ఎస్), శుభోదయ దైనమిక్** రామన్నగూడెం గ్రామంలో 104 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. గ్రామానికి చెందిన అల్లిపురి అఖిల్ (23), మట్టపల్లి గంగరాజు (22)ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు, ఓ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం



మేరకు తనిఖీలు నిర్వహించి నిందితులను పట్టుకున్నట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయాలు, వినియోగంపై నిరంతరం నిఘా కొనసాగుతుందని సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు(ఎస్) ఎస్సై ఐలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు

**నల్లగొండ,శుభోదయ దైనమిక్** టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది.నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లలో ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర సామాగ్రి చోరీ చేసిన కేసులో పిడుగురాళ్లకు చెందిన గుంటి సుని (30) నిందితుడిగా ఉన్నాడు. క్రైమ్ నం.58/2026, బీఎన్ఎస్ సెక్షన్ 305(ఏ) కింద కేసు నమోదు కాగా, దర్యాప్తు అధికారి వై. సైదులు ఆధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా 15 రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అభినందించారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**శుభోదయ దైనమిక్ ,నల్లగొండ బ్యూరో** జిల్లాలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. వినాయక మండపాలు, ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, అధిక శబ్దంతో లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని స్పష్టం చేశారు. స్పీకర్లను రాత్రి 10 గంటల వరకు తక్కువ శబ్దంతో మాత్రమే వినియోగించాలని తెలిపారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు, 24 గంటలు వాలంటీర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, మద్యం, పేకాట, అసభ్యకర కార్యక్రమాలు, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వదంతులు, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే పోస్టులపై ప్రత్యేక మానిటరింగ్ ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు లో వివరాలు నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని ఎస్పీ సూచించారు.

## దామరకుంట దగ్గర ఉద్రిక్తత

**సిద్దిపేట** మంగళవారం నాడు దామరకుంట దగ్గర ఉద్రిక్తత నెలకొంది. కేసీఆర్ ఫామ్హౌస్కు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్పై బీఆర్ఎస్ నాయకుల రాళ్ల దాడి ఉద్రిక్తత కు దారి తీసింది. ఇరు వర్గాల మధ్య తోపులాట, తీవ్ర ఘర్షణ జరిగింది.

## పోలవరంలో విషాదం

**భర్త కళ్లెదుటే బైక్‌పై నుంచి పడి భార్య మృతి**

**ఏలూరు** : పోలవరం పాతూరు వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై భర్తతో కలిసి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలవ్వడంతో భార్య లక్ష్మి (38) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.కళ్లెదుటే భార్య

## బర్త్డే సెలబ్రేషన్స్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ శుభోదయ దైనమిక్ వార్త సెప్టెంబర్ 8**

కోదాడ మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ మాలోతు చైతన్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాలోతు చైతన్య బర్త్డే సెలబ్రేషన్ లో పాల్గొని ఇటువంటి సెలబ్రేషన్స్ ఎన్నో జరుపుకోవాలని దీవిస్తూ కేక్ కటింగ్ చేయడం జరిగినది బర్త్డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మాలోత్ చైతన్య వారి యొక్క ఫ్రెండ్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

శుభోదయ దైనమిక్ , మునగాల వేములవాడలో సెప్టెంబర్ 26--29 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర, సబ్‌జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా జట్ల ఎంపికలు ఈ నెల 13న ఆదివారం ఉదయం 9 గంటలకు మునగాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి తెలిపారు.జూనియర్ బాలురకు 20 ఏళ్లలోపు, 75 కేజీలలోపు, సబ్‌జూనియర్ బాలికలకు 16 ఏళ్లలోపు, 55 కేజీలలోపు వయస్సు, బరువు ఉండాలి. క్రీడాకారులు ఆధార్, ఎస్ఎస్‌సీ మెమో తప్పనిసరిగా తీసుకురావాలి. సంప్రదించండి: 9573962957, 9704095937.

## కోదాడలో బీఆర్ఎస్ నేతల ఆందోళన



**కోదాడ, శుభోదయ దైనమిక్** అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల అధికార పార్టీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంగళవారం కోదాడలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన తెలిపి, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నడిగూడెం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మోతే మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, మద్ది మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జానీ పాషా, దేవల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

16 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

ముగ్గురు ఉపాధి సిబ్బందిపై చర్యలకు ఆదేశం

**సూర్యాపేట, శుభోదయ దైనమిక్** తుంగతుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విబి-జి రాంజీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు నిరంతరం పని కల్పించి, రోజుకు కనీసం రూ.300 వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీల సంఖ్యను పెంచడంతో పాటు ఇందిరమ్మ మరుగుదొడ్ల నిర్మాణాలు, చెల్లింపులు, డ్రైన్ ఎండ్ సోక్‌పిట్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.



16 మందికి షోకాజ్

విధుల్లో అలసత్వం ప్రదర్శించిన 16 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్‌డీఓను కలెక్టర్ ఆదేశించారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక ఏపీఓ, ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక ఈసీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీఓ సన్యాసయ్య, జెడ్పీ సీఈఓ డి.శిరీష, డీపీఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలి

**సూర్యాపేట, శుభోదయ దైనమిక్** ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యే సమయంలో సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలను ముందుగానే తెలియజేయాలని నల్గొండ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఏ. శ్రీదేవసేన



సూచించారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్ఓలు, బీఎల్ఎలతో మాట్లాడి ఓటర్ల సంఖ్య, మ్యాపింగ్ కాని ఓటర్లు, నోటీసులు జారీ చేసిన ఓటర్లు, హియరింగ్ వివరాలను తెలుసుకున్నారు.నోటీసు ఎందుకు జారీ చేశారో, ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాలో ముందే చెబితే హియరింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని తెలిపారు. నోటీసులు అందజేసేందుకు బీఎల్ఏలు, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. నోటీసులు జనరేట్ అయిన ప్రతి ఓటరుకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ సాయి గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల సేవకు జిల్లా స్థాయి గుర్తింపు

మాధవరాయినిగూడెం కాటబోయిన వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా అవార్డు



**శుభోదయ దైనమిక్, హుజూర్‌నగరం** మున్సిపాలిటీలో 15 ఏళ్లుగా అంకితభావంతో సేవలందిస్తున్న మాధవరాయినిగూడెంకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కాటబోయిన వెంకటేశ్వర్లుకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయనను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు.మున్సిపాలిటీలో 8వ వార్డు నుంచి 14వ వార్డు వరకు పారిశుధ్య సేవల్లో భాగంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు దక్కిందని 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు తెలిపారు. ప్రజారోగ్యం, పారిశుధ్య పరిరక్షణలో సిబ్బంది సేవలు ప్రశంసనీయమని చైర్మన్ పేర్కొన్నారు.తన సేవలను గుర్తించి అవార్డు అందించిన జిల్లా కలెక్టర్, చైర్మన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరీగా అశోక్, కౌన్సిలర్ కవిత బాబురావులకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుకట్‌పల్లిలో మ్యాన్‌హోల్‌లో నవజాత శిశువు మృతదేహం

**మేడ్చల్--మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 8 శుభోదయ దైనమిక్:** కుకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని లోటస్ ఆసుపత్రి సమీపంలో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో నవజాత శిశువు మృతదేహం లభ్యమవడంతో కేపీహెచ్‌బీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



గత కొన్ని రోజులుగా డ్రైనేజీ తీవ్రంగా బ్లాక్ కావడంతో స్థానికులు మున్సిపల్ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం పారిశుధ్య కార్మికులు మ్యాన్‌హోల్‌ను తెరిచి డ్రైనేజీ లైన్‌లోని వ్యర్థాలను తొలగిస్తుండగా, లోపల శిశువు మృతదేహం చిక్కుకుని ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పారిశుధ్య సిబ్బంది కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించి, శిశువు మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణం, శిశువు ఎప్పుడు మృతి చెందిందనే విషయాలను పోస్టుమార్టం ద్వారా నిర్ధారించనున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. శిశువును మ్యాన్‌హోల్‌లో వదిలివేసిన వ్యక్తులను గుర్తించేందుకు ఆసుపత్రి పరిసరాలతో పాటు సమీపంలోని వాణిజ్య సముదాయాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అలాగే సమీపంలోని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో ఇటీవల నమోదైన ప్రసవ వివరాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

## వికసిత్ భారత్ 2047 లో పాల్గొనేందుకు మేడ్చల్-మల్కాజ్ గిరి యువతకు ఆహ్వానం






**మేడ్చల్-మల్కాజిగిరి, సెప్టెంబర్ 8 శుభోదయ దైనమిక్** :కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మై భారత్ మేడ్చల్-మల్కాజిగిరి సంస్థ జిల్లాలోని యువతను వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (ఎడీూణ) 2027లో పాల్గొనాలని ఆహ్వానించింది. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు యువత తమ వినూత్న ఆలోచనలు, దృక్పథాలను పంచుకునేలా ఈ జాతీయ స్థాయి వేదికను ఏర్పాటు చేశారు. ఎంపికైన యువ ప్రతినిధులకు తమ అభిప్రాయాలు, భవిష్యత్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో నేరుగా వివరించే అవకాశం లభిస్తుంది.హైదరాబాద్‌లోని పీఐబీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మై భారత్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ జిల్లాలోని యువత పెద్ద సంఖ్యలో నమోదు చేసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. యూత్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు కూడా సమావేశంలో మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. 2026 ఆగస్టు 17 నాటికి 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. తెలంగాణకు “టెక్నాలజీ, ఇన్నోవేషన్ ఒ ఫ్యూచర్ రెడీనెస్” అనే అంశాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆరు విభాగాలు గెలుపొందిన వారికి. రాష్ట్ర స్థాయి తుది ఎంపిక వంటి పలు దశల్లో మూల్యాంకనం నిర్వహిస్తారు. ఈ ప్రక్రియలో విజయం సాధించిన ప్రతినిధులు జాతీయ స్థాయి తుది పోటీలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తారు.జాతీయ స్థాయి తుది కార్యక్రమం 2027 జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జరగనుంది.దేశ అభివృద్ధి ప్రయాణాన్ని 2047 నాటికి మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ఆలోచనలు, సృజనాత్మకతను ఉపయోగించుకోవాలని అధికారులు అర్హులైన యువతకు పిలుపునిచ్చారు.

## ఉరేసుకుని నవవధువు ఆత్మహత్య

మేడ్చల్ -మల్కాజ్ గిరి సెప్టెంబర్ 08 శుభోదయ దైనమిక్ : ఆయుర్వేద వైద్యురాలైన నవ వధువు జీవితం విషాదాంతమైంది. పెళ్లయిన 6 నెలలకే ఆత్మహత్య చేసుకోవడంతో కన్నవారికి తీవ్ర గుండెకోత మిగిలింది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.



కుషాయిగూడ ఎస్ఐ కె.సతీష్ వివరాల మేరకు.. కుషాయిగూడలోని వైష్ణవి ఎనక్లేవ్లో ఉంటున్న కాక కీర్తి (28) స్వగ్రామం ఏపీలోని తిరుపతి. ఆయుర్వేద వైద్య విద్యను అభ్యసించిన ఆమె రెండేళ్ల క్రితం నగరానికి వచ్చి సైనిక పురిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. ఏడాది మార్చిలో తిరుపతికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి రాఘవతో వివాహమైంది. ఆయన వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. వారం క్రితం భర్త తిరుపతి వెళ్లారు. కీర్తి ఆదివారం విధులకు వెళ్లి వచ్చారు. సోమవారం ఉదయం సహ ఉద్యోగి ఇంటికి వచ్చి చూసేసరికి కీర్తి ఉరివేసుకుని కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA